దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 244 | శుక్రవారం 11. 9. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## అధికార పార్టీలో మళ్లీ అలజడి..



అసెంబ్లీలో సీఎల్పీ సమావేశం అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడిన మాటలు అధికార పార్టీలో మళ్లీ హీటు పుట్టించాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి )తో తనకు భిన్నాభిప్రాయాలు మాత్రమే ఉన్నాయని, అంతేకాని సీఎం, తాను ఎప్పుడూ తిట్టుకోవాలని కొందరు వర్గాలు చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. మంచి జరిగితే మంచి అని, చెడు జరిగితే చెడు అని నిర్భయంగా చెప్పడం తన నైజమని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి వస్తుందనే ప్రచారంపై రాజగోపాల్‌రెడ్డి రియాక్ట్ అయ్యారు. మంత్రి పదవి ఇచ్చేది సీఎం రేవంత్ రెడ్డి కాదని, అది పూర్తిగా పార్టీ అధిష్ఠానం చేతిలో ఉంటుందని కామెంట్ చేశారు. పదవి కోసం తాను ఎప్పుడూ రాజీ పడలేదని అన్నారు. ముఖ్యమంత్రిని కలిస్తే కాంప్రమైజ్ అయ్యారని, కలవకపోతే గ్యాప్ పెరిగిందని కొందరు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు.



# బీఆర్ఎస్ కుట్రలను బలంగా తిప్పికొట్టాలి

## సీఎల్పీ భేటీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్

- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన సీఎల్పీ భేటీ
- "వెయ్యి రోజుల పాలనను ప్రజలకు వివరించాలని అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం.
- సభ జరగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసింది.
- ఆ పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు.
- పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి సభను సజావుగా జరగకుండా చేశారు.
- మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారు.
- స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించారు.
- ప్రతిపక్షం కుట్రలను బలంగా తిప్పికొట్టాలి.
- ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని అభినందిస్తున్నా.
- ఎమ్మెల్యేలు సభకు హాజరై చర్చల్లో పాల్గొనాలి"

**తొలి సమయం హైదరాబాద్**

అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఉత్కంఠభరితంగా సాగింది. ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం తీరు, అసెంబ్లీలో జరిగిన పరిణామాలు, భవిష్యత్ వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. అధికారం పోయినా అహంకారం వీడకుండా బీఆర్ఎస్ నాయకులు ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన సభను సజావుగా జరగకుండా కుట్రలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషించి మూడు రోజులు సభ జరగకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించడం, స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించడం హేయమన్నారు. నిరసన తెలిపేందుకు ఎస్సీ సెల్ కార్యక్రమం చేపడితే దళితులు నడిచిన నేలను శుద్ధి చేసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కుట్రను బలంగా తిప్పికొట్టి, ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసిన ప్రజాప్రతినిధులను అభినందించారు. జరిగిన సంఘటనలపై విచారణ చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. సభ్యులు తప్పనిసరిగా సభలో చర్చల్లో పాల్గొనాలని, హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్తులో రాజకీయంగా రాణించలేరని హెచ్చరించారు.

## త్వరలో ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికలు

- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానం
- పీఎం ఈడ్రైవ్ కింద హైదరాబాద్ నగరానికి 2,200 బస్సులు
- ఆర్టీసీలో కార్మిక సంఘాల ఎన్నికలను గత ప్రభుత్వం రద్దు
- త్వరలో ఎన్నికల తేదీపై నిర్ణయం తీసుకుంటాం
- "కొత్త ఈవీ పాలసీ తీసుకొచ్చాం.
- హైదరాబాద్ నగరానికి 100 మినీ బస్సులు రాబోతున్నాయి.
- వాటిలో 50 పాతబస్తీకి, మరో 50 బస్సులు ఎంఎంటీఎస్, మెట్రోతో అనుసంధానిస్తాం.



## చెరువుల్లో నిమజ్జనాలకు మేం వ్యతిరేకం కాదు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- సోషల్ మీడియాలో హైడ్రా దుష్ప్రచారం చేస్తున్నారు
- "కేంద్రం నోటిపై చేసిన 4-5 చెరువుల్లోనే గణేశ్ నిమజ్జనంపై ఆంక్షలు
- హైడ్రా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద ఎలాంటి ఆంక్షలు లేవు.
- మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.
- పీవోపీ విగ్రహాల నిమజ్జనం కోసం ప్రతి చెరువు వద్ద ప్రత్యేక స్థలం కేటాయిస్తున్నాం



## హైదరాబాద్‌లో ఆర్టీసీ బస్సు బీభత్సం

- పెట్రోల్ బంక్‌లోకి దూసుకెళ్లి..
- అబ్దుల్లాపూర్‌మెట్ పరిధిలోని బాటసింగారం వద్ద ఘటన
- దిల్‌సుఖ్‌నగర్ డిపోనకు చెందిన బస్సు చౌటుప్పల్ వెళ్తుండగా ఈ ఘటన
- ఓ కారు పూర్తిగా ధ్వంసం కాగా.. మరో వాహనం దెబ్బతింది.
- డీజిల్ పంపు వద్దకు దూసుకెళ్లడంతో దానికి సంబంధించిన పరికరాలు విరిగిపడ్డాయి.
- ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.
- ఈ ప్రమాదంతో బంక్ సిబ్బంది, అక్కడ ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురై పరుగులు
- అతివేగం కారణంగా బస్సు అదుపుతప్పినట్లు సమాచారం.
- దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో రికార్డయ్యాయి




### ఆయుష్ విద్యార్థులకు

## స్టైఫండ్ డబుల్

**స్టైఫండ్స్ భారీగా పెంచుతూ జీవో జారీ**

**సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన స్టూడెంట్స్**

**జీవో కాపి అందజేసిన దామోదర్ రాజనర్సింహ**



**తొలి సమయం హైదరాబాద్** ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, నేచురోపతి విభాగాల్లోని హౌస్ సర్జన్లు, పీజీ విద్యార్థుల స్టైఫండ్లను భారీగా పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఇప్పటివరకు హౌస్ సర్జన్లకు నెలకు రూ.13,754గా ఉన్న స్టైఫండ్‌ను రూ.29,792కు పెంచారు. పీజీ విద్యార్థుల స్టైఫండ్ 34,385 నుంచి 74,482కు మిగతా 2లో..

## ఏ శక్తి బీజేపీ గెలుపును ఆపలేరు

**ఇక ఫుల్ ఫోకస్ తెలంగాణపైనే**

**ఖచ్చితంగా అధికారంలోకి**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

**తొలి సమయం హైదరాబాద్**

తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ఈ విజయాన్ని ఏ శక్తీ ఆపలేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మిగతా 2లో..



### కాళోజీ వారసత్వాన్ని

## పుణికి పుచ్చుకోవాలి

**మంత్రి జూపల్లి**

**రవీంద్రభారతిలో ఘనంగా కాళోజీ జయంతి ఉత్సవాలు**

**విఆర్ విద్యార్థికి కాళోజీ సాహిత్య పురస్కార ప్రదానం**

**తొలి సమయం హైదరాబాద్ :**

కాళోజీ నారాయణరావు ప్రజల గొంతుకగా, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా బుధవారం రవీంద్రభారతిలో మిగతా 2లో..



## మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ



**సమాచార శాఖలో మట్టి గణపతుల పంపిణి**

**తొలి సమయం హైదరాబాద్**

పర్యావరణ పరిరక్షణ గాను మట్టి వినాయకుడిని పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ, పండుగలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాధ్యతాయుతంగా జరుపుకోవాలని అన్నారు. జల వనరుల పరిరక్షణ కాలుష్య నివారణకు కేవలం మట్టి గణపతి మాత్రమే మిగతా 2లో..

### 10వేల కోట్లతో

## రైల్వే కారిడార్లు

**దేశవ్యాప్తంగా రైల్వే మల్టీ ట్రాకింగ్**

**ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్**

**5 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు**

**దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులు**


**7 రైల్వే కారిడార్లలో 4 లేన్ల ట్రాక్ నిర్మాణం**

**తెలుగు రాష్ట్రాలకు భారీ ప్రయోజనం**

**4,790 గ్రామాలకు రవాణా సదుపాయాలు**

**రైల్వేపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**

**మీడియాకు వెల్లడించిన అశ్విని వైష్ణవ్**



**తొలి సమయం హైదరాబాద్** రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ మిగతా 2లో..

### రైజింగ్ సమ్మిట్‌కు ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ

## కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి.టియు లారెల్

**మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ఆహ్వానం**

**సానుకూలంగా స్పందించిన ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్**

**తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణకు సానుకూల స్పందన**

**మాంస ఉత్పత్తులు, నాణ్యమైన విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి**

**అంతర్జాతీయ విపణిలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత అవకాశాలు**

02



## రేవంత్‌రెడ్డి దోపిడీని నిలదీస్తామనే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు

- మాజీ మంత్రి బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో ఒక్క రేవంత్‌రెడ్డి కుటుంబం మాత్రమే బాగుపడింది
- రూ.200 కోట్లు విలువ చేసే భూమిని సీఎం సోదరుడి కంపెనీకి ఎలా కేటాయించారు..
- అన్నీ బయటకు వస్తాయనే తమను అసెంబ్లీ నుంచి బయటకు పంపారు
- "అనుముల అన్నదమ్ముల దోపిడీపై భాజపా ఎందుకు మాట్లాడట్లేదు.
- మంత్రి పొంగులేటి కూడా డిఫెన్స్, ఏరోస్పేస్ కంపెనీ పెట్టారు.
- దోచుకున్నది అంతరిక్షంలో దాచుకునేందుకు చేస్తున్నారు.
- ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలు బలిపశువులు కావొద్దు.
- ఫ్యూచర్ సిటీకి ఫ్యూచర్ ఉండదు. ఫ్యూచర్ సిటీపై రంగారెడ్డి జిల్లాలో ఊరూరా సదస్సులు పెట్టి వివరిస్తాం.
- న్యాయస్థానానికి కూడా వెళ్తాం, అన్ని మార్గాల్లో పోరాటం చేస్తాం...



## సేవే స్ఫూర్తిగా... డఫోడిల్స్ హైస్కూల్

- అమృత నేత్రాలయానికి రూ.27,626 విరాళం
- చైర్మన్ చింతల నరేందర్‌ను అభినందించిన అమృత నేత్రాలయ ప్రతినిధులు



నర్సంపేట: విద్యాబోధనతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ డఫోడిల్స్ హైస్కూల్ ముందుంటోంది. పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో మానవతా విలువలు, సేవాభావం పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం డఫోడిల్స్ పాఠశాలలోని అమృత నేత్రాలయ బ్లైండ్ ఫౌండేషన్‌కు రూ. 27,626 విరాళాన్ని అందజేశారు. చూపులేని వారి సంక్షేమానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు పాఠశాల చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల బాధ్యతను తెలియజేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ...విద్యార్థులు చదువులో రాణించడంతోపాటు మానవతా విలువలు కలిగిన మంచి పౌరులుగా ఎదగాలి. అవసరంలో ఉన్న వారికి మన వంతు సహాయం చేయాలనే సేవా భావాన్ని చిన్ననాటి నుంచే పెంపొందించాలి. అందుకే పాఠశాల తరపున సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు. ఈ సందర్భంగా అమృత నేత్రాలయ బ్లైండ్ ఫౌండేషన్ ప్రతినిధులు డఫోడిల్స్ హైస్కూల్ యాజమాన్యాన్ని, చైర్మన్ చింతల నరేందర్‌ను అభినందించారు. చూపులేని వారి సంక్షేమానికి అందించిన సహాయం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యతోపాటు సేవా భావం, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందిస్తూ డఫోడిల్స్ హైస్కూల్ చేపడుతున్న కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## నీటి ఎద్దడిపై అధికారులు స్పందించడం లేదు

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 10:**



రంగాపురం గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నేటికి 15 రోజులు కావస్తున్నా,సంబంధిత అధికారులు ఎవరూ స్పందించడం లేదని రంగాపురం సర్పంచ్ కందునూరి భారతమ్మ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైప్‌లైన్ లీకేజీ వల్ల గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చిందనీ,కనీసం తాగడానికి కూడా మంచి నీరు దొరకక గ్రామస్థులు,మహిళలు అల్లాడిపోతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ తీవ్రమైన సమస్యపై గ్రామ సర్పంచ్ కందునూరి భారతమ్మ (మహేష్), సంబంధిత ఏఈ కి మరియు ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యపై అధికారుల ఈ తరహా వైఖరి తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందనీ,.గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పగిలిన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి,గ్రామానికి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## కుట్టు మిషన్ శిక్షణ పూర్తయి
## 6 నెలలు గడిచిన అందని సర్టిఫికెట్లు.



**తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 10**

కుట్టు మిషన్ శిక్షణ పూర్తయి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సర్టిఫికెట్లు అందకపోవడంతో శిక్షణ పొందిన మహిళలు నిరాశకు గురవుతున్నారు. కంబాలపురం గ్రామంలో గ్రామీణ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ విజయలక్ష్మి పర్యవేక్షణలో జనవరి 16న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెల రోజులపాటు నిర్వహించిన శిక్షణను ఫిబ్రవరి 26వ తారీఖున పూర్తి చేశారు.

శిక్షణ పూర్తయిన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామని ఆ సర్టిఫికెట్ల ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉందని శిక్షణ ఇన్చార్జి విజయలక్ష్మి పేర్కొన్నట్లు శిక్షణ పొందిన మహిళలు తెలిపారు. శిక్షణ పొంది నెలలు గడుస్తున్న ఇంతవరకు సర్టిఫికెట్లు అందకపోవడంతో శిక్షణ పొందిన మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆశించిన మహిళలకు సర్టిఫికెట్లు అందకపోవడంతో వారి ఆశలు నిరాశగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్టిఫికెట్లను వెంటనే అందజేసేలా చర్యలు తీసుకోవాలని శిక్షణ పొందిన మహిళలు కోరుతున్నారు.

## ఫ్లైఓవర్‌పై బైక్ అదుపుతప్పి మహిళకు గాయాలు

### ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**తొలి సమయం; కేసముద్రం/(మహబూబాబాద్), సెప్టెంబర్ 10:**



కేసముద్రం మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద వేగంగా వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో మహిళ ప్రమాదానికి గురవడం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్రవాహనం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వెళుతుండగా ఒక్కసారిగా అదుపుతప్పి కిందపడిపోవడంతో ఆర్పనపల్లి గ్రామానికి చెందిన హైమ(40) అనే మహిళ తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద తీవ్రతకు స్పృహతప్పి పడిపోవడం జరిగింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న మరుక్షణమే ఇనుగుర్తి 108 అంబులెన్స్ సిబ్బంది పైలట్ ప్రశాంత్,ఈఎంటి ప్రభాకర్ ఆలస్యం చేయకుండా వేగంతో ప్రమాద స్థలానికి చేరుకున్నారు.బాధితురాలికి ఈఎంటి ప్రభాకర్ అత్యంత చాకచక్యంతో ఘటనా స్థలంలోనే అత్యవసర ప్రథమ చికిత్స అందించారు.అనంతరం పైలట్ ప్రశాంత్ వాహనాన్ని నడుపుతూ,ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు.దీంతో మహిళకు ప్రాణాపాయం తప్పింది.అంబులెన్స్ 108 సిబ్బంది ప్రశాంత్,ప్రభాకర్‌ల సరైన సమయంలో ఆసుపత్రికి తరలించినా సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

# వ్యవసాయ విద్యుత్ కోసం రైతుల ధర్నా

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబరు 10**



12 గంటల విద్యుత్ హామీ.. ఆరు గంటలు కూడా సక్రమంగా సరఫరా కావడం లేదంటూ రైతుల ఆగ్రహం వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా అందక పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ పెద్దగూడెం రైతులు ఆందోళనకు దిగారు. కడుకుంట్ల గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట, కడుకుంట్ల--వనపర్తి ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, కనీసం ఆరు గంటలు కూడా సక్రమంగా, నాణ్యమైన విద్యుత్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతల కారణంగా బోర్లు, మోటార్లు పనిచేయక పంటలకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. గతంలో విద్యుత్ అందుబాటు తక్కువగా ఉన్న సమయంలోనూ అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లిరైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేశారని రైతులు గుర్తుచేశారు. ప్రస్తుతం విద్యుత్ అందుబాటులో ఉన్నప్పటికీ రైతులను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళన నేపథ్యంలో అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా విద్యుత్ డిమాండ్ పెరగడంతో సరిపడా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు రైతులకు వివరించినట్లు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసులు రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయానికి నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు నచ్చజెప్పడంతో రైతులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం, రఘు వర్ధన్ రెడ్డి, మాధవరెడ్డి,ధర్మ నాయక్, దేగ మహేశ్వర్ రెడ్డి, చిట్యాల రాము, లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచ్ తిరుపతయ్య, మాజీ సర్పంచ్ హరిత బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండయ్య, కృష్ణ నాయక్, మనీష్, గ్రామ అధ్యక్షులు వెంకటేష్ అశోక్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలి- రమేష్

**తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 10**




తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం వనపర్తి సిపిఐ ఆఫీసులో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిజాం, రజాకార్లు, దొరల పాలనలో మగ్గుతున్న ప్రజలకు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం అయిలమ్మ తుపాకి పట్టి పోరాడారన్నారు. కమ్యూనిస్టు పార్టీ అండతో విసునూరు దొర రామచంద్ర రెడ్డి పై తిరగబడి తమ పంటను భూములను కాపాడుకున్నారన్నారు. దొరలు భూస్వాములను గ్రామాల నుంచి తరిమికొట్టి పది లక్షల ఎకరాల భూములను పంచారన్నారు. ఎన్నో కష్టాలు ఎదురైనా కుటుంబం అన్ని రకాల నాశనమైన వెనక్కు తగ్గక పోరాడరని ఆమె స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ప్రస్తుతం పంటలకు కరెంటు అందక నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రేషన్ కార్డులు రాక భూ సమస్యలతో సతమతమవుతున్నారని ప్రజలకు అండ ఉండి వాటిని పరిష్కరించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, చిన్న కురుమన్న, శేఖర్, జయమ్మ, జ్యోతి, వెంకటమ్మ, చందు తదితరులు పాల్గొన్నారు.

## కూన మల్లమ్మ కుటుంబానికి రావుల రవిచంద్ర రెడ్డి పరమార్శ

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 9:**




కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూన భద్రాద్రి మాతృమూర్తి, ప్రముఖ విలేఖరి కూన శ్రీనివాస్ నానమ్మ కూన మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మల్లమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సంతాపం తెలియ చేసి నివాళు లర్పించారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల రవిచంద్ర రెడ్డి.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరమార్శ లో నాయకులు గొర్రె వెంకన్న,కముటం పెదస్వామి, కముటం చిన్నస్వామి,మూరగుండ్ల గాలయ్య,తూడి బిక్షమయ్య,కూన మల్లేశం,కూన లక్ష్మణ్,కొమ్మినేని సుధాకర్,కూన సారయ్య,కూన నారాయణ,కల్వల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్

- కోరుకొండపల్లిలో బాధిత కుటుంబాలను పరామర్శించిన సమ్మిగౌడ్
- భాదిత కుటుంబాలకు 150 కేజీల బియ్యం వితరణ

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 10:**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ నిరూపిస్తున్నారు. గురువారం కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా వెళ్లి పరామర్శించారు.?గ్రామానికి చెందిన గాదగోని కొమురయ్య కుటుంబ సభ్యులు హరీష్,విజయేందర్, రవిలతో పాటు పోలెపాక సాంబయ్య కుటుంబ సభ్యులు రేణుక,జైకుమార్, యశ్వంత్‌లను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామని హామీ ఇస్తూ,రెండు కుటుంబాలకు 75 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాసాడి బాలాజీ రెడ్డి,నాయకులు సట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటూ సమ్మిగౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ...పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,వారి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. మీ ఆపదలో నేను అండగా ఉంటానని తెలిపారు. అన్న అంటే మీ ముందుంటా అని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మెడి ఉపెందర్,మాజీ సర్పంచ్ నాగెల్లి శ్రీనివాస్,సామల నరసయ్య,భీరమ్ గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్,ఆర్ఎంపీ వెంకన్న, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దు: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



: వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. 2026-27 వానాకాల ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ గురువారం సెక్రెటేరియట్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 2026-27 వానాకాలం సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 57.7 లక్షల ఎకరాల్లో వరి సాగు అయిందని, సుమారు 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. గత వానాకాలం సీజన్‌లో సుమారు 70 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి, 154.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కాగా, 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

**8,283 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,283 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సీఎస్ వెల్లడించారు. ఐకేపీ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర కొనుగోలు ఏజెన్సీల సమన్వయంతో కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం ప్రారంభమవుతుందని, నవంబర్‌లో పెద్దఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యం రవాణా, హమాలీల ఏర్పాటు, గోదాములు, నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించాలని సీఎస్ సూచించారు. రైతుల ఆధార్ వివరాలను చెల్లింపుల కోసం ఉపయోగించే బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసే ప్రక్రియను సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా శాఖల మధ్య సమన్వయం ఉండాలని, రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ డీఎస్ చౌహాన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవమే ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం: మంత్రి పొంగులేటి



పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వారు నివసించే ప్రాంతాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం శాసనసభలో ఎమ్మెల్యేలు మనోహరరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మేడేపల్లి సత్యం, అక్బరుద్దీన్, వెంకట్రామిరెడ్డి తదితర సభ్యుల ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. పేదలను వారి జీవనోపాధికి దూరంగా 30--40 కిలోమీటర్ల అవతలికి పంపించే విధానం తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎకరం రూ.150--200 కోట్లు విలువ చేసే ప్రాంతాల్లో కూడా పేదవాడి ఆత్మగౌరవానికి తగినట్లుగా ఇల్లు కల్పించాలన్న ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తున్నామని మంత్రి తెలిపారు. డ్రాలో ఎంపికైన ప్రతి లబ్ధిదారుడిని అధికారులు ఇంటింటికీ వెళ్లి భౌతికంగా పరిశీలిస్తున్నారని చెప్పారు.

ఇతర నియోజకవర్గాలకు చెందిన వారు డ్రాలో ఎంపికైనట్లు తేలితే వారి పేర్లను తప్పనిసరిగా తొలగిస్తామని సభ సాక్షిగా స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఉచితంగా అందించలేదని, తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షలు అందిస్తున్నామని మంత్రి చెప్పారు. రూ.5 లక్షలు సరిపోవడం లేదని పలువురు సభ్యులు సూచించారని, ఆ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని తెలిపారు. గతంలో రాజకీయ వివక్షతో ఇళ్ల కేటాయింపులు జరిగాయని విమర్శించిన మంత్రి.. తమ ప్రభుత్వం మాత్రం అర్హతే ప్రామాణికంగా ఇళ్లను మంజూరు చేస్తోందన్నారు. ప్రతిపక్ష సభ్యులు సూచించిన అర్హులైన పేదల పేర్లను కూడా పరిశీలించి, అనుమతులు ఇచ్చామని తెలిపారు. ఎక్కడైనా అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పేదల కోసం గుర్తించిన ప్రభుత్వ స్థలాలు, సేకరించిన భూముల్లో ఇంకా కేటాయింపులు జరగని స్థలాలను గుర్తించి, అర్హులైన పేదలకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నెల రోజుల్లోగా ఆయా నియోజకవర్గాల్లో అర్హులైన పేదలకు ఈ స్థలాలు అందించేలా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. దశాబ్దాలుగా గుడిసెల్లోనే జీవిస్తున్న పేదలకు రెండో విడతలో శుభవార్త అందిస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన సుమారు 59 వేల గుడిసెలను రెండో విడతలో ప్రాధాన్యతగా తీసుకుని ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలోని 20 నియోజకవర్గాల్లో పైలట్ మోడల్‌లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారి భౌతిక పరిశీలన పూర్తిచేసి తుది జాబితా సిద్ధం చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఏడాది బోనాల పండుగ నాటికి హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌లో గృహప్రవేశాలు జరిగేలా కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లలోనూ ఇదే విధానాన్ని పైలట్ మోడ్‌లో అమలు చేస్తున్నామని, అవసరమైతే మున్సిపాలిటీల్లోనూ పరిశీలిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**నిబంధనలు సడలించాలి : సభ్యులు**

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిబంధనలను సడలించాలని సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మేడిపల్లి సత్యం, మనోహర్ రెడ్డి కోరారు. స్లాబ్ ఏరియాను 750ఎస్‌ఎఫ్టీ నుంచి 1000ఎస్‌ఎఫ్టీకి పెంచాలని మేడిపల్లి సత్యం సూచించారు. జీవనోపాధి కోసం తీసుకున్న ఆటోలు,ట్రాక్టర్లతో పేరుతో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంలేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలను మాఫీ చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లకు మాత్రం నిధులివ్వడంలేదని మనోహర్ రెడ్డి విమర్శించారు.

# సీఎం 18 గంటల కష్టం ప్రజల కోసమా.. సోదరుల షెల్ కంపెనీల కోసమా: కేటీఆర్

సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి షెల్ కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా విలువైన భూములను కేటాయించారని, ఈ భూదోపిడీపై అసెంబ్లీలో నిలదీసినందుకే తమను సభ నుంచి సస్పెండ్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం నేరుగా ఆ వివాదాస్పద భూ కేటాయింపు స్థలాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని నిత్యం గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, అసలు ఆ సమయమంతా ఎవరి కోసం కేటాయిస్తున్నారని ప్రశ్నించారు. ఆ 18 గంటల కష్టం తెలంగాణ ప్రజల కోసమా లేక తన స్వంత సోదరులు, వారి బినామీ షెల్ కంపెనీల లబ్ధి కోసమా అని నిలదీశారు.




రాష్ట్రంలో కేవలం రూ.లక్ష మూలధనంతో స్టార్టప్ ప్రారంభించే ఏ నిరుద్యోగ యువకుడికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.200 కోట్ల విలువైన ఐదెకరాల భూమిని ఇలాగే కట్టబెడుతుందా అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఓవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ ఇజ్రాయెల్‌తో వ్యాపార సంబంధాలపై ప్రధాని మోదీని ప్రశ్నిస్తుంటే, మరోవైపు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమే నేరుగా ఇజ్రాయెల్ కంపెనీలతో లావాదేవీలు నడుపుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల కొండల్ రెడ్డి ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏరోస్పేస్, డిఫెన్స్ వెంచర్ పేరిట ఖరీదైన భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. సీఎం సోదరుల జేబులు నింపడమే కాంగ్రెస్ చెబుతున్న 'ఇందిరమ్మ రాజ్యం' పాలసీయా అని నిప్పులు చెరిగారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నెలకు రూ.4,000 పింఛన్, మహిళలకు రూ.2,500, నిరుద్యోగులకు రూ.4,000 భృతి ఇస్తామని చెప్పి ప్రజలకు మొండిచేయి చూపారని, కానీ సీఎం నిరుద్యోగ సోదరులకు మాత్రం అద్భుతమైన ఉపాధితో పాటు వందల కోట్ల భూములు దక్కుతున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీకి నిజాయితీ ఉంటే ఈ మొత్తం షెల్ కంపెనీల భూ కుంభకోణంపై తక్షణమే ఈడీ, సీబీఐ, ఐటీ శాఖలతో సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామంతపూర్ పాలిటెక్నిక్ కాలేజీలో తీవ్ర ఉద్రిక్తత.. విద్యార్థులు, పోలీసుల మధ్య తోపులాట

హైదరాబాద్ నగరంలోని రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నం.97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. విద్యార్థులంతా కలిసి కళాశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు యత్నించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం, ఘర్షణ వాతావరణం నెలకొంది. విద్యార్థులను చెదరగొట్టే క్రమంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్రస్థాయిలో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో పలువురు విద్యార్థులు నియంత్రణ కోల్పోయి కిందపడిపోవడంతో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసుల తీరుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రాంగణంలో నిరసనను మరింత ఉధృతం చేశారు. పరిస్థితి మరింత ఉద్రిక్తం గా మారడంతో పోలీసులు కళాశాల ప్రధాన ద్వారాలను మూసివేసి ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆందోళన దృశ్యాలను చిత్రీకరించేందుకు వచ్చిన వార్తా మీడియా ప్రతినిధులను పోలీసులు కళాశాల లోపలికి అనుమతించకుండా గేట్ వద్ద కట్టడి చేశారు. మీడియాను అడ్డుకోవడంపై విలేకరులు, విద్యార్థి సంఘాల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా తమ సమస్యలపై నిరసన తెలుపుతుంటే పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించడం సమంజసం కాదని విద్యార్థులు మండిపడ్డారు. ఘటనా స్థలంలో అదనపు బలగాలను



మోహరించడంతో కళాశాల పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం కొనసాగుతోంది.

## విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, షూస్ పంపిణీ.





**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 10:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఇల్లందు, హనుమంతులపాడు గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, షూస్ పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదిమల్ల సర్పంచ్ సుకనయ్య, ఎ. ఎ. పి. సి. చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు తమ చేతుల మీదుగా పాఠశాల దుస్తులు, బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుకనయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, స్థానిక నాయకత్వం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఎ . ఎ.పి. సి.చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమయపాలన, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ. రమేష్, ఉపాధ్యాయులు ఐ. రత్న ప్రసాద్, కె. సుజాత, గ్రామ ప్రముఖులు, ఎ . ఎ.పి.సి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తొలి సమయం పత్రికా విలేకరి, రవి పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ బావిలోపడి వ్యక్తి మృతి



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), సెప్టెంబర్ 10:**

కేసముద్రం మండలం గుడి తండా పరిధిలోని గురువారం విషాదం చోటుచేసుకుంది.ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ బావి వద్ద బోడ సూర్య వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు ఉదయం సుమారు 09:00 గంటలకు వెళ్లడం జరిగింది. మోటార్ ఆపరేట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో జారిపడి నీటిలో మునిగి మృతిచెందారు.సూర్య భార్య బోడ అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.కాగా మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ యువనేత ఉపేందర్ రావు జన్మదిన వేడుకలు.



**తొలి సమయం, ఇల్లందు;సెప్టెంబర్, 10:**

ఇల్లందు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) యువనాయకుడు మూలగుండ్ల ఉపేందర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానికంగా బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపేందర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు ఆయనను అభినందించి, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ దళిత, మహిళల వ్యతిరేక పార్టీ..

సంధ్యారావు సృష్టికర్త రేవంత్‌రెడ్డే అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సంధ్యా రావు ఎవరు? ఎవరు సృష్టించారు? రేవంత్‌రేడ్డి సంధ్యారావు గురించి ఎందుకు మాట్లాడారు? అనేది స్పష్టమైందన్నారు. ఎవరో అనామకుడు, గంజాయి, డ్రగ్స్ తాగేవాడు ఒక పోస్ట్ పెట్టారంటే ఏదో అనుకోవచ్చని.. కానీ సీఎం రేవంత్‌రెడ్డే స్వయంగా అబద్ధాలు, ఫేక్ అకౌంట్స్ గురించి అసెంబ్లీ వేదికగా మాట్లాడితే ఇక దిక్కెవరని ప్రశ్నించారు. మూడు రోజులుగా అబద్ధాలతో తెలంగాణ మునిగితేలుతున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలు, 22ఏ, పాలిటెక్నిక్, రెవెన్యూ సమస్యలపై మాట్లాడడానికి అసెంబ్లీకి వెళ్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాకుండా అడ్డుకొని దాడి చేశారని ఆరోపించారు. ప్యాంట్ లాగి, మహిళా ఎమ్మెల్యేలను అవమానించి చీర లాగారని ఆవేశంలో ఒక ఎమ్మెల్సీ మాట్లాడితే.. దళితులను అవమానించారని కేసులు పెట్టారని తెలిపారు.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

GENERAL

శుక్రవారం
11. 9. 2026
tholi samayam



## 'మంజనత్తి'లో భాగమైనందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను

కాయదు లోహర్

తెలుగు, తమిళ, కన్నడ మలయాళ ఇలా అన్ని భాషల్లోనూ వరుస ప్రాజెక్టులతో దూసుకుపోతోంది యంగ్ బ్యూటీ కాయదు లోహర్. 'ఇమ్మోర్టల్', 'ఐయామ్ గేమ్' చిత్రాల తర్వాత ఈ భామ మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను తన ఖాతాలో వేసుకుంది. టాలెంటెడ్ డైరెక్టర్ మారి సెల్వరాజ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'మంజనత్తి' మూవీలో ఆమె కీలక పాత్రకు ఎంపికైంది. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్, పూర్ణిమ రవి, కదిర్ కూడా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా లాంఛనంగా ప్రారంభమైంది. తాజాగా, కాయదు ఈ సినిమా గురించి ఓ షాకింగ్ పోస్ట్ పెట్టింది. "మనుషులను ఎప్పుడూ ఎవరో ఒకరు గమనిస్తూ ఉండటంలోనే ఒక రకమైన హింస దాగుంటుంది. అది ఎవరి మీదైనా కోపంతో చేసేది కాకపోవచ్చు, కనీసం మాట్లాడకుండా కేవలం నిరంతరం కనిపెట్టుకుని చూడటమే ఆ హింస. మనం ఎలా బతకాలో సమాజమే కొన్ని అదృశ్యమైన రూల్స్ పెట్టి వాటితో మనల్ని కొలుస్తూ ఉంటుంది. అణచివేత ఎప్పుడూ అలాగే బతుకుతుంది. ఎవరినీ బలవంతంగా లొంగదీయాల్సిన పనిలేదు. అలా లొంగి ఉంటేనే మీకు భద్రత దొరుకుతుందని నమ్మిస్తే చాలు, అదే అణచివేతను ముందుకు నడిపిస్తుంది.

కానీ అలా ఉంటే నిజంగా ఎప్పటికీ భద్రత దొరకదు. ఎందుకంటే అక్కడ ఎప్పుడూ ఇంకో కొత్త రూమ్ ఉంటుంది, ఇంకో కొత్త చూపు ఉంటుంది. దాటకూడని మరో హద్దు ఉంటుంది.అయినా ఒకరోజు ఆమె ప్రతి రోజు భయపడే.. అడగకూడదన్న ప్రశ్నను ధైర్యంగా అడుగుతుంది. బహుశా ఆ క్షణమే ఈ ప్రపంచం అసలు నిజమేంటో తనంతట తానుగా బయటపెట్టుకోవడం మొదలుపెడుతుంది" అని రాసుకొచ్చారు. అలాగే 'మంజనత్తి' ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై స్పందిస్తూ.. మన పరిశ్రమలోని అత్యుత్తమ మేధావులైన మారి సెల్వరాజ్ గారు, గొప్ప ప్రతిభావంతులైన ఇళయరాజా గారితో కలిసి ఈ ప్రయాణాన్ని అనుభవించడం ఈ దశను మరింత ఉత్తేజకరంగా చేస్తుందని అన్నారు. నిజాయితీగా చెప్పాలంటే, ఇది ఒక ఆశీర్వాదంలా అనిపిస్తుందని తెలిపారు. కృతజ్ఞతతో, ఉత్సాహంగా, ఇందులో భాగమైనందుకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు.



## సెన్సార్ పూర్తి చేసుకున్న సుహాస్ 'మండాడి'..




టాలీవుడ్ నటుడు సుహాస్, కోలీవుడ్ నటుడు సూరి ప్రధాన పాత్రల్లో, మతిమారన్ పుగళేంది దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం 'మండాడి'. ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్‌పై ఆయనే స్వయంగా నిర్మించిన ఈ సినిమాపై ప్రేక్షకుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మహిమా నంబియార్ కథానాయికగా నటించగా ప్రముఖ నటులు సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

సెప్టెంబర్ 10న ఈ చిత్రం విడుదల కాబోతుండగా తాజాగా సెన్సార్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుని 'యూ/ఏ' సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని, ముఖ్యంగా సముద్రం నేపథ్యంలో సాగే బోట్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు ఒళ్లు గగుర్పొడిచేలా, సరికొత్త సినిమా అనుభూతిని పంచేలా ఉన్నాయని సెన్సార్ సభ్యులు ప్రశంసించడం విశేషం. ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ఎస్.ఆర్. కథిర్ కెమెరా విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అంతేకాకుండా, పీటర్ హెయిన్, దిలీప్ సుబ్బరాయన్, మహేష్ మాథ్యూ వంటి ప్రముఖ స్టంట్ మాస్టర్లు కంపోజ్ చేసిన హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమా స్థాయిని మరింత పెంచాయని యూనిట్ తెలిపింది.

ఇప్పటికే చిత్ర యూనిట్ విడుదల చేసిన ప్రచార చిత్రాలు, టీజర్ మరియు ట్రైలర్ ప్రేక్షకులలో విపరీతమైన క్యూరియాసిటీని పెంచాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలోనూ, ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫాం బుక్ మై షోలోనూ ఈ సినిమాకు సంబంధించిన టికెట్లు గంటల వ్యవధిలోనే వందల, వేల సంఖ్యలో అమ్ముడవుతుండటం విశేషం. ఏపీ మరియు తెలంగాణ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్‌ఎల్‌పి అత్యంత భారీ ఎత్తున విడుదల చేస్తోంది. తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం, సుహాస్ మరియు సూరి ఇద్దరి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ సాధించే చిత్రంగా నిలుస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## విజయ్ దేవరకొండ 'రణబాలి' టీజర్ విడుదల!




టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'రణబాలి'కి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ హిట్ చిత్రం 'టాక్సీవాలా' తర్వాత విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన మాస్ యాక్షన్ టీజర్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. 19వ శతాబ్దం (1854 - - 1878 మధ్య) బ్రిటీష్ పాలనా కాలం నాటి చారిత్రక నేపథ్యం, రాయలసీమ ప్రాంత ఆధిపత్య పోరాటాలు మరియు వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ చారిత్రాత్మక కాన్వాస్ పై ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ శింగనమల బొబ్బిలి రణబాలి పాత్రలో కనిపించనుండగా, రష్మిక ఆయన భార్య జయమ్మ పాత్రలో అత్యంత సంప్రదాయబద్ధంగా, భావోద్వే గాలతో కూడిన పాత్రలో అలరించనున్నారు. అంతేకాకుండా, ఈ చిత్రంలో హాలీవుడ్ ప్రముఖ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ క్రూరమైన బ్రిటిష్ అధికారి పాత్రలో ప్రధాన విలన్‌గా నటిస్తుండటం సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్స్ అజయ్ -- అతుల్ ఈ చిత్రానికి ప్రాణం పోసేలా అదిరిపోయే సంగీతం అందిస్తున్నారు. టీ-సిరీస్ సంస్థ ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని సమర్పిస్తోంది. అన్ని కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసుకుంటున్న ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 16, 2026న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. విడుదలైన మాస్ యాక్షన్ టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత తారాస్థాయికి చేరాయని, విజయ్ కెరీర్‌లోనే ఇదొక బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందని అభిమానులు గట్టి నమ్మకంతో ఉన్నారు.

## అజయ్ దేవగణ్ 'దృశ్యం 3' ట్రైలర్ విడుదల..

ఈసారైనా విజయ్ చిక్కుతాడా?




బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగణ్ మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ చిత్రం 'దృశ్యం 3: ది కన్‌క్లూజన్' ట్రైలర్ విడుదలైంది. విజయ్ సల్గాన్కర్ పాత్రలో మరోసారి అజయ్ దేవగణ్ ప్రేక్షకులను మైమరిపించడానికి సిద్ధమయ్యారు. గత రెండు భాగాలు సంచలన విజయం సాధించడంతో, ఈ మూడో భాగంపై ప్రేక్షకుల్లో మరియు సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో అజయ్ దేవగణ్, టబు, శ్రియా శరన్, జైదీప్ అహ్లావత్, ప్రకాష్ రాజ్, రజత్ కపూర్, ఇషితా దత్తా, మృణాల్ జాదవ్, కమలేష్ సావంత్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అభిషేక్ పాఠక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సస్పెన్స్ క్రైమ్ డ్రామాను అక్టోబర్ 2న గాంధీ జయంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఇక విడుదల చేసిన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేస్తుంది. ఈసారైనా విజయ్ సల్గాన్కర్ పోలీసులకు చిక్కుతాడా లేదా అనే ఉత్కంఠ అందరిలోనూ నెలకొంది.



## 'లస్ట్ స్టోరీస్ 3' ట్రైలర్ విడుదల!

ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన మోస్ట్ అవేటెడ్ ఆంథాలజీ చిత్రం 'లస్ట్ స్టోరీస్ 3' అధికారిక ట్రైలర్ విడుదలయింది. ఆధునిక కాలంలో ప్రేమ, కోరికలు, మానవ సంబంధాలలోని క్లిష్టమైన భావోద్వేగాల నేపథ్యంలో ఈ చిత్రం రూపొందింది. చూస్తుంటే ఈసారి మరింత బోల్డ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో సెప్టెంబర్ 18 నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది.

ఈ చిత్రంలో నలుగురు ప్రముఖ దర్శకులు విక్రమాదిత్య మోత్వానే, కిరణ్ రావ్, శకున్ బాత్రా మరియు విశాల్ భరద్వాజ్ నాలుగు వేర్వేరు లఘు చిత్రాలను తెరకెక్కించారు. ఇందులో కొంకణా సేన్ శర్మ, రాధికా ఆప్టే, విజయ్ వర్మ, అభిషేక్ బెనర్జీ, గుర్తేహ్ పీర్జాదా, సనా తంపి, అలీ ఫజల్, రాధికా మదన్, అదితి రావు హైదరి మరియు సిద్ధార్థ్ వంటి ప్రముఖ తారాగణం ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## సూర్య కొత్త చిత్రానికి 'సీన్' టైటిల్ పరిశీలన!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో ఓ క్రేజీ అప్‌డేట్ వైరల్ అవుతోంది. 'ఆవేశం' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన యంగ్ డైరెక్టర్ జీతూ మాధవన్ దర్శకత్వంలో సూర్య హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు 'సీన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ఫిల్మ్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది.కొత్త సినిమాలు చూడండి

ఈ చిత్రంలో సూర్య సరసన నజ్రియా నజీమ్ హీరోయిన్‌గా నటిస్తుండగా, 'ప్రేమలు' ఫేమ్ మలయాళ యువ నటుడు నస్లెన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇది ఒక విభిన్నమైన యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుండగా, ఇందులో సూర్య పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. మలయాళ ప్రముఖ సంగీత దర్శకుడు సుశిన్ శ్యామ్ ఈ సినిమాకు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, దీపావళి కానుకగా నవంబర్ 6, 2026న ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ మరియు విడుదల తేదీపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...